విద్యార్థులకు 'స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్'

హైదరాబాద్ డీఈఓ రోహిణి

సిటీబ్యూరో, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ): విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడానికి విద్యాశాఖ అధికారులు స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణి శుక్రవారం తెలిపారు. ఇన్నోవేషన్‌లో పాల్గొనేందుకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. నీతి అయోగ్, అటల్ ఇన్నోవేషన్ మిషన్, యూనిసెఫ్, కేంద్ర ప్రభుత్వం పరిధిలోని ఇన్నోవేషన్ విభాగం ఏఐసీటీఈ సహకారంతో ఈ కార్యక్రమం రూపొందించినట్లు పేర్కొన్నారు. ఆసక్తిగల విద్యార్థులు https://schoolinnovationmarathon.org/లో వివరాలు నమోదు చేసుకోవాలని వివరించారు. ఇందులోనే వారి ఐడియాను పేర్కొవాలని సూచించారు. సమాజ శ్రేయస్సు కోరుతూ ఏదైనా సమస్యను పేర్కొని దానికి పరిష్కారం చూపే ప్రాజెక్టు రూపొందించాలన్నారు. ఇలా వచ్చిన ప్రాజెక్టులను పరిశీలించి వచ్చే జనవరిలో వెయ్యి మంది విజేతలను ప్రకటిస్తామని చెప్పారు. ఈ పోటీలో ప్రతీ రాష్ట్రం నుంచి 30 బృందాలను విజేతలుగా ప్రకటిస్తారని వెల్లడించారు. విజేతలు జూలై 29న దేశవ్యాప్తంగా నిర్వహించే అతి పెద్ద ఇన్నోవేషన్ పోటీలో పాల్గొంటారని చెప్పారు. స్కూల్ ఇన్నోవేషన్ కార్యక్రమాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు, గైడ్ టీచర్స్ విద్యార్థులను సంసిద్ధం చేయాలని సూచించారు. 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులు పాల్గొనవచ్చుని పేర్కొన్నారు. సమాచారం కోసం 7799 1712 77 నంబర్‌కు ఫోన్ చేసి తెలుసుకోవాలని, దరఖాస్తుకు శనివారంతో ఆఖరు అని పేర్కొన్నారు.

జల సంరక్షణ పై సలహాలు, సూచనలు

సిటీబ్యూరో, నవంబర్ 29(నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం, మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, లెస్ అటెలియర్స్ డిసెర్జీ, ఫ్రెంచ్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ, ఫ్రెంచ్ సంయుక్త సహకారంతో నగరంలోని 13 రోజుల అంతర్జాతీయ అర్బన్ వర్క్‌షాపును ఈ నెల 25 నుంచి నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో నిర్వహించిన సమావేశంలో గ్రేటర్‌లో జల సంరక్షణ, నీటి నాణ్యత పునరుద్ధరణ తీసుకోవాల్సిన చర్యలపై నిపుణులు అధికారులకు వివరించారు. దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌లో నీటి సవాళ్లను ఎలా ఎదుర్కోవాలి? నీటి వనరుల సంరక్షణ, నీటి నాణ్యత, వారసత్వాన్ని సంపూర్ణంగా పునరుద్ధరించడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ వర్క్‌షాపులో వివిధ విభాగాలకు చెందిన అంగోలా, అర్జెంటీనా, ఫ్రాన్స్, ఇండియా, నేపాల్, దక్షిణాఫ్రికా దేశాలకు చెందిన 15 మంది స్థానిక, అంతర్జాతీయ నిపుణులు, ఎంఆర్‌డీసీఎల్ ఈడీ శ్రీనివాస్ రెడ్డి, టెక్నికల్ ఈడీ సత్యనారాయణ, సీఈ దత్తు పంత్ తదితరులు పాల్గొన్నారు.

సైబరాబాద్ పరిధిలో 2 నుంచి 144 సెక్షన్

సిటీబ్యూరో, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ): డిపార్ట్‌మెంటల్ సీబీటీ పరీక్షల నేపథ్యంలో సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని పరీక్షా కేంద్రాల వద్ద డిసెంబరు 2నుంచి బీఎన్ఎస్ 163సెక్షన్(144సెక్షన్) విధిస్తున్నట్లు సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాష్ మహంతి ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల దూరంలో 5లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటం, బహిరంగ సభలు, సమావేశాలు, ధర్నాలు, రాస్తారోకోలు వంటి నిరసన కార్యక్రమాలు చేపట్టడం నిషేధమని, పరీక్షా కేంద్రాల నుంచి 100 మీటర్ల దూరంలో ఉన్న జిరాక్స్ సెంటర్లు, ఫొటో స్టూడియోలు, ఇంటర్‌నెట్ సెంటర్లను మూసివేస్తున్నట్లు సీపీ వెల్లడించారు. డిసెంబర్ 2, 3, 7, 8వ తేదీల్లో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయని తెలిపారు.

మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ పై డీసీఏ దాడులు

ఔషధాలను ఎంఆర్‌పి కంటే అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు గుర్తింపు

హాస్పిటల్‌పై కేసు నమోదు

సిటీబ్యూరో, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ): నగరంలోని మలక్‌పేట, జడ్జస్ కాలనీలో ఉన్న హైదరాబాద్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఎంఆర్‌పి ధరల కంటే అధిక ధరలకు ఔషధాలు విక్రయిస్తున్నారు. ఈ మేరకు పక్కా సమాచారం అందుకున్న డీసీఏ అధికారులు ఆ హాస్పిటల్‌పై దాడులు జరిపారు. డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జనరల్ వి.బి.కమలాసన్‌రెడ్డి కథనం ప్రకారం... నగరంలోని మలక్‌పేట, జడ్జస్ కాలనీలో ఉన్న హైదరాబాద్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో కొంత కాలంగా ఔషధాలను ఎంఆర్‌పి ధరల కంటే అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందాయి. దీంతో రంగంలోకి దిగిన డీసీఏ అధికారులు గురువారం సదరు దవాఖానపై దాడులు జరిపారు. ఈ దాడుల్లో భాగంగా వాంతులు, వొకారం సంబంధిత చికిత్సకు వినియోగించే జోఫర్ ఇంజక్షన్ ధర రూ.13.35 ఉండగా హైదరాబాద్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో మాత్రం రూ.150కు అంటే ఎంఆర్‌పి ధర కంటే రూ.136.65కు అధికంగా విక్రయిస్తున్నట్లు గుర్తించారు. అలర్జీ సంబంధిత చికిత్సకు వినియోగించే అవిల్ ఇంజక్షన్ ధర రూ.6.16 ఉండగా హాస్పిటల్‌లో మాత్రం రూ.100కు విక్రయిస్తున్నారు. రూ.22.03 గల నార్మల్ సెలైన్‌ను రూ.180కు విక్రయిస్తున్నారు. అలాగే స్ఫఫాస్ట్-డి ఇంజక్షన్‌ను ఎంఆర్‌పి కంటే రూ.72కు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. దీంతో ఎంఆర్‌పి కంటే అధిక ధరలకు విక్రయిస్తున్న ఔషధాలకు సంబంధించిన బిల్లులను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. ఈ మేరకు ఎసెన్షియల్ కమ్మోడిటిస్ చట్టం 1955 రెడ్ విత్ డ్రగ్స్ ప్రైస్ కంట్రోల్ ఆర్డర్ 2013ప్రకారం కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో డీసీఏ అసిస్టెంట్ డైరెక్టర్ డి.సరిత, మలక్‌పేట డ్రగ్ ఇన్‌స్పెక్టర్ జి.అనిల్, సికింద్రాబాద్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ గోవిండ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్‌లో నిబంధనలకు విరుద్ధంగా వాహనాలకు అమర్చిన సైలెన్సర్లను ధ్వంసం చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు

రాజేంద్రనగర్‌లో సైలెన్సర్ల ధ్వంసం

బండ్లగూడ, నవంబర్ 29: నిబంధనలకు విరుద్ధంగా వాహనాలకు అమర్చిన సైలెన్సర్లను రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు ధ్వంసం చేశారు. ట్రాఫిక్ ఏసీపీ బాలాజీ, ఇన్‌స్పెక్టర్ రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ధ్వని కాలుష్యం పెంచే సైలెన్సర్లపై కొరడా ఝులిపించారు. ఇందులో భాగంగా పది లక్షల విలువ చేసే సైలెన్సర్లను స్వాధీనం చేసుకుని వాటిని ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ బాలాజీ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

టీచర్ల భర్తీలో అవకతవకలకు పాల్పడిన వారిపై చర్యలకు కలెక్టర్ ఆదేశం

సిటీబ్యూరో, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ జిల్లాలోని డీఎస్సీ టీచర్ల భర్తీలో అవకతవకలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. టీచర్ల భర్తీలో భాగంగా అవసరం ఉన్న పాఠశాలలకు కాకుండా అవసరం లేని పాఠశాలలకు టీచర్లను కేటాయించడం వంటి అవకతవకలకు పాల్పడ్డారు. ఈ వ్యవహారంపై స్పెషల్ ఎగ్జిక్యూటివ్‌తో విచారణ జరిపించిన కలెక్టర్ బాధ్యులైన ఐదుగురు డిప్యూటి ఐఎస్‌వోలపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారిని ఆదేశించారు.

నగరంలో గంజాయి పట్టివేత

సిటీబ్యూరో, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ): గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను మేడ్చల్ ఎక్సైజ్ పోలీసులు పట్టుకుని అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి రూ.2.5లక్షల విలువ చేసే 8.749కిలోల గంజాయి, రెండు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. మేడ్చల్ ఏఈఎస్ మాధవయ్య కథనం ప్రకారం...మచిలీపట్నంకు చెందిన బలగం నాగరాజు, అన్వేష్ ఏపీలోని వివిధ ప్రాంతాల నుంచి కిలో రూ.2వేల చొప్పున కొనుగోలు చేసి నగరంలో కిలో రూ.16వేలు చొప్పున విక్రయిస్తారు. ఈ క్రమంలోనే శుక్రవారం నాగరాజు, అన్వేష్ కలిసి నగరంలోని రఫీ అనే వ్యక్తికి గంజాయి విక్రయించేందుకు సుచిత్ర వద్ద నిరీక్షిస్తున్నారు. ఈ మేరకు సమాచారం అందుకున్న మేడ్చల్ ఎక్సైజ్ పోలీసులు డీటీఎఫ్ బృందంతో కలిసి గంజాయి విక్రయించేందుకు యత్నించిన ఇద్దరు నిందితులను పట్టుకుని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.2.5లక్షల విలువ చేసే 8.749కిలోల గంజాయితో పాటు రెండు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. కాగా నాగరాజుపై మచిలీపట్నంలో గంజాయితో పాటు ఇతర కేసులు 10నమోదై ఉన్నట్లు అబ్కారీ అధికారులు తెలిపారు.

చెరువులో మట్టిపోస్తున్న

నిందితులపై కేసు నమోదు

సిటీబ్యూరో, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ): శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడ పెద్దచెరువులో మట్టిపోస్తున్న వ్యక్తులపై రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. భాగ్యనగర్ గ్యాస్ పైపులైన్ నిర్మాణానికి జరిపిన తవ్వకాల్లో వెలువడిన మట్టిని దగ్గర్లో ఉన్న ఖాజాగూడ పెద్ద చెరువులో పోస్తున్నారు. ఈ మేరకు సమాచారం అందుకున్న హైడ్రా నిఘా విభాగం ఈనెల 27న రాత్రి చెరువులో మట్టిపోస్తున్న వాహనాలను పట్టుకుని సీజ్ చేసింది. ఇరిగేషన్ అధికారుల ఫిర్యాదు మేరకు ఈనెల 28న రాయదుర్గం పోలీసులు భాగ్యనగర్ గ్యాస్ పైపులైన్ పనులను పర్యవేక్షిస్తున్న కిరణ్‌పై కేసు నమోదు చేసి, 3జేసీబీలను సీజ్ చేశారు.

ఇంట్లో చిందరవందరగా పడి ఉన్న వస్తువులు

కూతురింటికి వెళ్లొచ్చే సరికి..

80 తులాల బంగారం, డైమండ్ నెక్లస్, 2లక్షల నగదు అపహరణ

మూసాపేట, నవంబర్ 29: కూతురు ఇంటికి వెళ్లొచ్చే సరికి ఇంట్లోని నగదు, నగలు ఎత్తుకెళ్లిన ఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... కూకట్‌పల్లి జయనగర్‌కు చెందిన మధుసూదన్‌రావు, సంధ్యారాణి దంపతులు.. సీత ప్యాలెస్ 301లో నివాసం ఉంటున్నారు. మధుసూదన్‌రావు బిల్డర్, వీరికి ఒక కూతురు. కూతురు గర్భవతి కావడంతో సంధ్యారాణి మియాపూర్‌లో ఉన్న ఆమె వద్దే ఉంటున్నది. మధుసూదన్‌రావు అప్పుడప్పుడు కూతురు ఇంటికి వెళ్లి ఉదయం వచ్చేవాడు. గురువారం రాత్రి మధుసూదన్‌రావు మియాపూర్‌కు వెళ్లాడు. ఉదయం తిరిగి ఇంటికి వచ్చే సరికి ఇంటికి తాళం లేకపోవడంతో ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువాలో ఉన్న 80 తులాల బంగారం, రూ. 10 లక్షల విలువైన డైమండ్ నెక్లస్, రూ. 2లక్షల నగదును దొంగలు ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌లతో వివరాలు సేకరిస్తున్నారు.

ఒడిశా టూ హైదరాబాద్‌కు..

సిటీబ్యూరో, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ): సిటీలో గంజాయి దందా నిర్వహిస్తున్న పాత నేరస్తుడు అతని గ్యాంగ్‌ను ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్, హుమాయున్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. టాస్క్‌ఫోర్స్ అదనపు డీసీపీ అందె శ్రీనివాస్‌రావు కథనం ప్రకారం.. కర్వాన్‌కు చెందిన హజారీ దినేష్ అలియాస్ లింకు సింగ్‌పై 2011 నుంచి గంజాయి స్మగ్లింగ్ కేసులున్నాయి. ఇతనిపై 2021లో పీడీయాక్టు ప్రయోగించారు. అయినా అతడిలో మార్పు రాలేదు. ఒడిశాకు చెందిన అజిత్ నాయక్, జీషేశ్ మాలిలతో కలిసి ఒడిశా నుంచి గంజాయిని హైదరాబాద్‌కు తెప్పిస్తూ.. ముఖేశ్ సింగ్, శివసింగ్‌ల సహకారంతో విక్రయిస్తున్నాడు. ఈ క్రమంలో ఇటీవల హజారి దినేశ్ ఆర్డర్ ఇవ్వడంతో ఒడిశా గజపతి జిల్లాకు చెందిన కునా అనే వ్యక్తి వద్ద గంజాయి కొని దానిని అజిత్ నాయక్, జీషేశ్ నాయకుల ద్వారా హైదరాబాద్‌కు తెప్పించాడు. విశ్వసనీయ సమాచారంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు, హుమాయున్‌నగర్‌లో స్థానిక పోలీసులతో కలిసి ఈ గ్యాంగ్‌ను పట్టుకున్నారు. ఒడిశాలో ఉన్న ప్రధాన విక్రయదారు కునా మినహా మిగతా ఆరు మందిని పోలీసులు అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ. 3.9 లక్షల విలువైన 14.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

మేనేజ్‌మెంట్ కోటాలో సీట్లు ఇప్పిస్తానంటూ..

రూ. 73 లక్షలు మోసం..

కన్సల్టెన్సీ నిర్వాహకులపై కేసు

సిటీబ్యూరో, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ): ప్రైవేట్ కాలేజీల్లో మేనేజ్‌మెంట్ కోటా కింద ఎంబీబీఎస్, ఇంజినీరింగ్ సీట్లు ఇప్పిస్తానంటూ నమ్మించి పలువురు విద్యార్థుల నుంచి భారీగా వసూలు చేసి మోసానికి పాల్పడిన కన్సల్టెన్సీ నిర్వాహకులపై సీసీఎస్‌లో కేసు నమోదైంది. వివిధ ప్రాంతాలకు చెందిన 29 మంది నుంచి రూ.73 లక్షలు స్వాహా చేశారు. కన్సల్టెన్సీ నిర్వాహకుడు హేమ రోహిత్‌తో పాటు మరికొందరు కలిసి ఈ మోసానికి పాల్పడ్డారని బాధితులు పేర్కొన్నారు. శ్రీనగర్‌కాలనీలో కన్సల్టెన్సీ నిర్వహిస్తున్న రోహిత్ దేశ వ్యాప్తంగా పేరున్న కాలేజీలలో ఎంబీబీఎస్, ఇంజినీరింగ్ సీట్లు మేనేజ్‌మెంట్ కోటాలో బ్లాక్ చేశానని ప్రచారం చేసుకున్నాడు. ఇతని మాటలు నమ్మి చాలా మంది సీట్ల కోసం తమ వద్దకు వచ్చే విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి నగదు రూపంలోనే డబ్బు తీసుకుంటాడు. ఆయా కాలేజీల వద్దకు తీసుకెళ్లి, విద్యార్థులను వారి తల్లిదండ్రులను కాలేజీ బయటే ఉంచి మీ సీటు ఖరారైందని, ఫలానా రోజున అడ్మిషన్ లెటర్ వస్తుందంటూ నమ్మించి మిగతా సొమ్ము తీసుకునేవాడు. ఆ తరువాత సీటు ఎప్పుడొస్తుందో తెలియక విద్యార్థుల తల్లిదండ్రులు ఫోన్ చేస్తే పట్టించుకునే వాడు కాదు. ఆ తరువాత మీకు సీటు నిర్ధారణ కాలేదని, మీ డబ్బులు మీకు తిరిగి ఇచ్చేస్తామంటూ నమ్మించే వాడు.అతడిచ్చిన చెక్కులు తీసుకొని బ్యాంకులో డిపాజిట్ చేస్తే అవి బౌన్స్ అయ్యాయి. ఇలా 29 మంది ఇప్పటి వరకు మోసానికి గురయ్యారని ప్రాథమికంగా తేలింది. ఈ మేరకు బాధితుల ఫిర్యాదుపై సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

ఐటీ ఉద్యోగిని ప్రేమ పేరుతో మభ్యపెట్టి..

వెంగళరావునగర్, నవంబర్ 29 : తను మనసిచ్చిన ప్రియుడికి ఉద్యోగమే లేదని..అతనో ఆవారా అని తెలుసుకుని మోసపోయానని గ్రహించింది. తన వస్తువులు, సర్టిఫికెట్లను తీసుకుని ఇవ్వడం లేదంటూ మధురానగర్ పోలీసులకు ఓ యువతి ఫిర్యాదు చేసింది. పోలీసుల కథనం ప్రకారం.. మల్కాజిగిరిలో నివాసం ఉండే యువతి(26) ఎంటెక్ పూర్తి చేసుకుని ఓ కంపెనీలో ఐటీ రిక్రూటర్‌గా ఉద్యోగం చేస్తుంది. రెండేళ్ల క్రితం ఆమెకు వేదాంత్ చంద్రగిరి (23) అనే బైక్ ట్యాక్సీ డ్రైవర్ పరిచయమయ్యాడు. తాను ఎం.బీ.ఏ పూర్తి చేసి అమెజాన్‌లో జాబ్ చేస్తున్నానని.. పార్ట్‌టైమ్‌గా బైక్ ట్యాక్సీ నడుపుతున్నట్లు యువతి ముందు బిల్డప్ ఇచ్చాడు. అలా తరచూ ఆమెను కార్యాలయానికి చంద్రగిరి డ్రాప్ చేసేవాడు. అలా యువతితో చనువు పెంచుకుని ప్రేమలోకి దింపాడు. టెకీ కూడా ఆ యువకుడి ప్రేమను అంగీకరించింది. మల్కాజిగిరి ఇంటిని ఖాళీ చేసి.. మధురానగర్ పీఎస్ పరిధిలో ఉన్న అతని రూమ్‌లో కొన్నాళ్లు ప్రియుడితో కలిసే ఉంది. అవసరాల కోసం ప్రియురాలిని ఏటీఎంలా వాడుకుని ఆమె నుంచి డబ్బు తీసుకునేవాడు. అతని రూమ్‌లో కొన్నాళ్లు గడిపే సరికి ఆమెకు చేదు నిజాలు తెలిశాయి. చంద్రగిరి ఎం.బీ.ఏ చదవలేదని ఇంటర్ వరకు చదువుకున్నాడని.. ఎలాంటి ఉద్యోగం చేయడం లేదని.. అతనో ఆవారా అని తెలుసుకుంది. దీంతో ప్రియుడి రూమ్ నుంచి బయటికొచ్చి హాస్టల్‌లో చేరి అతనికి దూరంగా ఉండసాగింది. ఇన్నాళ్లు డబ్బిచ్చిన ఆ యువతిని వదులుకోవడానికి అతను ఇష్టపడలేదు. ఆ యువతి సర్టిఫికెట్లు, వస్తువుల్ని చంద్రగిరి తన దగ్గర పెట్టుకున్నాడు. ఆ సర్టిఫికెట్లు ఇవ్వకపోతే తన భవిష్యత్తు అంధకారమవుతుందని..ప్రియుడ్ని బతిమిలాడినా ప్రయోజనం లేకపోయింది. తన సర్టిఫికెట్లు, వస్తువులను ఇవ్వాలని కోరిన ఆ యువతిపై ప్రియుడు దాడి చేసి గాయపర్చాడు. ప్రియుడి చేతిలో మోసపోయిన బాధిత యువతి మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

హీరో అల్లు అర్జున్‌పై..

జవహర్‌నగర్ పీఎస్‌లో ఫిర్యాదు

జవహర్‌నగర్, నవంబర్ 29: ఆర్మీ అంటే జాతీయ సమగ్రత, భద్రతకు నిలువెత్తు నిదర్శనమని.. అలాంటి ఆర్మీపై హీరో అల్లు అర్జున్ తనకు ఓ ఆర్మీ ఉందంటూ తన అభిమాన సంఘానికి పేరు పెట్టుకోవడం ఆర్మీని అవమానించటమేనని గ్రీన్ పీస్ ఎన్విరాన్‌మెంట్, వాటర్ హార్వెస్టింగ్ ఫౌండేషన్ సంస్థ ప్రతినిధులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు బైరి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో జవహర్‌నగర్ ఎస్‌హెచ్‌వో సైదయ్యకు శుక్రవారం ఫిర్యాదు పత్రం అందజేశారు. దేశ రక్షణ కోసం పనిచేసే ఆర్మీని తప్పుబట్టే విధంగా అల్లు అర్జున్ ప్రవర్తించడం సరికాదని ఫిర్యాదులో పేర్కొన్నారు. అల్లు అర్జున్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రీన్‌పీస్ ఎన్విరాన్‌మెంట్, వాటర్ హార్వెస్టింగ్ ఫౌండేషన్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-326609

GOLD FINANCE

★SLNS Jewellary Work: అన్ని బ్యాంకులు మరియు Pvt. Finance కంపెనీలలోని మీ Gold విడిపించి, ప్రస్తుత మార్కెట్ ధరకు కొనబడును. Ph: 6309617426. NT-339397

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-326601

TRAINING

★ఫొటోషాప్ ఉపయోగించి ఆల్బం డిజైన్ చేయడం నేర్చుకోండి. మీ ఇంటివద్దనే ఉంటూ నెలకు 50 వేల నుండి లక్ష వరకు సంపాదించే వెడ్డింగ్ ఆల్బం డిజైనింగ్‌ను ఉపాధిగా చేసుకోండి. Ph: +91 7382075928. NT-339338

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 8074327715. NT-339312

KRANTHI HOME SOLUTIONS

★ALL CIVIL WORKS Interior, Exterior Painting, Spray Wood Polish Work, Pop False Ceiling Work, Professional Water Proofing Service 9 to 10 years Warranty & Guarantee Plumbing Work, Tiles Work, Carpenter Work, Electrician Work, Marble Polishing Services, Cement and Brick, Artist & Gadapamuggulu, Pest Control, Chedala Nivarana. Contact: B.Raju, 9394785612, 8374282547. NT-339329

PLOT FOR SALE

★DTCP Approved Layout Kadthal Fourth City పరిధిలో గజం: 8,000/- only. Contact No: 6300902677. RRRకి లోపల. NT-326812

★కేవలం 2 లక్షలు 121 గజాల ప్లాట్. డౌన్ పేమెంట్ 51 వేలు, EMI 6 వేలు 25 నెలలు. మహోగని మరియు అంజీరా మొక్కలతో @ నారాయణఖేడ్. 9182841420. NT-326810

★శరవేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే బీబీనగర్ టౌన్, AIMSకు అతి సమీపంలో, HMDA & RERA అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్లు కలవు. గే||క||, ఆల్ డె||, స్పాట్ రిజి||, బ్యాంక్ లోన్, ఫ్రీ సైట్ విజిట్. Ph: 9912357546. NT-336726

LAND FOR SALE

★TCS ఆదిభట్ల, బొంగులూరు, కొంగర, తుక్కుగూడ ఏరియాలలో ప్లాట్లు, ల్యాండ్స్ కొనబడును, అమ్మబడును. TCS దగ్గరలో రెంటల్ హాస్టల్ బిల్డింగులు అమ్మబడును. డెవలప్‌మెంట్ సైట్లు కావలెను. SLN Realtors & డెవలపర్స్. Ph: 9949165733. NT-335192

★LAND For SALE: Acres 8-00 Gts., Near Ramky & Signature Villas Near Tukkuguda. One Kilometre from Saraswathiguda & Facing to Saraswathiguda to Lemur Village Road. Land is Near by proposed 300 Ft. wide GREEN FIELD Road to upcoming 4th City. Ph: 9618537642. NT-326815

FLAT FOR SALE



★Premium Residential Flats Ready @ Somajiguda 3 BHK, 2200 Sft., 95 yards UDS, E/F, Gym, Children Play, 2 Car-Parks. 2 Minutes Metro & MMTS Trains. Ph: 7411588999. NT-339339

HOUSE FOR SALE

★Kompally Triplex New Villa. Gated Community Near NCL Cly. 238 Sq.Yds. 5BHK 3545 Sft., N/E-Int. Lift @ 3.60 Cr. Ph: 9440631039. NT-338969

WANTED

★రియల్ ఎస్టేట్ అనేది మహిళలకు భగవంతుడు కల్పించిన ఒక వరం. ఎటువంటి పెట్టుబడి లేకుండా సాఫ్ట్‌వేర్ జీతంతో సమానంగా డబ్బు సంపాదించాలని అనుకుంటున్నారా? నా పరిచయం మీ జీవితాన్ని మార్చవచ్చు. ప్రయత్నిస్తే తప్పులేదుగా!! Ph: 9963028612. NT-339332

★ఘట్‌కేసర్‌లోగల ఇన్విన్సిబుల్ US ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, ఫిట్టర్స్ 2, రోలింగ్ ఆపరేటర్లు 2, గ్యాస్ కట్టర్లు 2, సా వెల్డర్లు 2, ఆర్క్ వెల్డర్లు 2, గ్రైండర్లు 2, పెయింటర్లు 2, బ్లాస్టర్లు 2, హైడ్రా ఆపరేటర్లు 2, ఎలక్ట్రికల్ మరియు మెకానికల్ మెయింటెనెన్స్ టెక్నీషియన్ 1, టర్నర్ 1, సహాయకులు 11, మెకానికల్ ఇంజినీర్లు, సివిల్ ఇంజినీర్లు 2, సైట్ సూపర్‌వైజర్లు 2, మాసన్లు 5, కార్పెంటర్లు 4, స్టీల్ ఫిక్సర్లు 4, ప్లంబర్లు 2, ఎలక్ట్రీషియన్లు 2, క్రేన్ ఆపరేటర్లు 2, హెవీ ఎక్విప్‌మెంట్ ఆపరేటర్లు 3, సర్వేయర్లు 2, కూలీలు 15, క్రిమినల్ న్యాయవాది మరియు సివిల్ అకౌంట్స్ మేనేజర్, పర్సనల్ అసిస్టెంట్ ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి: 9553111111, 9849010002, 9550727102. NT-339335

CHANGE OF NAME

★I, MANDAPATI SUPRIYA, W/o. Mandapati Madan Mohan Reddy, House No. 1-59, A Ramannapalem, Vemsoor Mandal, Khammam District, Telangana have Changed My Name to ALLA SUPRIYA, D/o. Alla Koti Reddy for all purpose all future purposes. NT-339340

CHANGE OF NAME

★I, SUGUNA ALLURI (Old Name), H/o. Mohan Rao Alluri, R/o. Plot No. 2, Vinobha Nagar, Shivanagar Colony, Sainikpuri, Secunderabad-500 094. Hereby declare that, I have Changed My Name as SUGUNA BAI ALLURI (New Name). NT-326828

★I, DANGETI GANGA PAVANI, 47 yrs., W/o. Dangeti Srinivas Prabhakar, R/o. 6-27/203/SRR, Nizampet, Hyd-500 090, have Changed My Name to DANGETI NAGA VENKATA GANGA PAVANI for all purposes via affidavit 39AA 537309, 28 Nov., 24. NT-32967

LOST

★I, CHENNURE REDDY KISHORE, S/o. Chennure Reddappa, R/o. 2-2-647/235/2/1/A, Street No. 7, Masid Lane, Bagh Amberpet, Hyderabad-500 013, T.S. I have Lost My Original Passport bearing No: T4791827 while traveling from Kollur to Shankarpally. If any found, Call: 9704411133. NT-339205

★I, KOLAN SRINIVAS REDDY, S/o. Kolan Sathyanarayana Reddy, R/o. H.No: 6-71, Kappugadda, Shamshabad V&M, RR Dist., T.S. That I Lost Orgnl. Regd. Sale Deeds Doc.Nos. 1) 3580/2000 of Kolan Purna Chandra Reddy, 2) 3581/2000 of Kolan Sreenivas Reddy, 3) 3583/2000 of Kolan Venkat Ramana Reddy, 4) 3584/2000 of Kolan Amrutha Reddy. All Dated 16/12/2000, Regd. at SRO Shamshabad. All Lost on: 15/11/2024 at while taking xerox at Shamshabad Bus Stop. If any found, please Call: 9848943556. NT-326829

★I, DHADUVAI RADHIKA, W/o. Dhaduvai Arvind, R/o. H.No. 1-1-300, Road No. 6, Balaji Nagar Colony, Mohan Nagar, Kothapet, Hyderabad, T.S. I have Lost My Link Original Sale Deed Document Nos. 1539/1994, Dt: 05-03-1994 & 1775/1990, Dt: 02-03-1990 and 1777/1990, Dt: 02-03-1990 while I am travelling from Jiyaguda to Kulsumpura on 20-11-2024. If anybody found, please Contact: 9133913341. NT-326874

పాస్‌పోర్ట్ పోయినది

★నేను, తాళ్ల శ్రీనివాస్, తండ్రి: తాళ్ల శంకరయ్య, ఇంటి నెంబర్: 2-148, గోత్రాలవాడ, ఖాజీపల్లి, బురుగుపల్లి, పో: భీమరం, మండలం: భీమరం, జిల్లా: మంచిర్యాల, తెలంగాణ-504 204, ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉన్నాను. రూమ్ షిఫ్ట్ చేయుచుండగా నా యొక్క పాస్‌పోర్ట్ పోయినది. పాస్‌పోర్ట్ నెంబర్: M2931799. ఎవరికైనా దొరికినచో దయచేసి ఇవ్వగలరు. Mob. No: 9866069691. NT-326610

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34 Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L: 9182777125
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
ఉప్పల్, తార్నాక : 9182777806
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

రిటైల్ లెండింగ్ అండ్ పేమెంట్ గ్రూప్ (లోకల్ ఆఫీస్/బ్రాంచ్): యాక్సిస్ బ్యాంక్, # 5-2-183/184, మోది స్క్వేర్, 3వ అంతస్తు, ఆర్.పి. రోడ్, సికింద్రాబాద్-500003.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, 3వ అంతస్తు, గిగాప్లెక్స్, NPC-1, TTC ఇండస్ట్రియల్ ఏరియా, ముగల్సన్ రోడ్, ఎయిరోలి, నవీ ముంబాయి-400708. నమోదిత కార్యాలయం: "త్రిశూల్", 3వ అంతస్తు, సమర్దేశ్వర్ టెంపుల్ లా గార్డెన్ ఎదురుగా, ఎల్లిస్ బ్రిడ్జ్, అహ్మదాబాద్-380006

స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9 (1) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

1. శ్రీమతి గుమ్మడి అనురాధ

లోన్ నం. PHR000805126544లో 1. శ్రీమతి గుమ్మడి అనురాధ మరియు 2. శ్రీ గుమ్మడి నర్సయ్య నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఉన్న బకాయి భవిష్యత్ వడ్డీ మరియు వ్యయాలతో బకాయి రూ.61,97,908.01/- (అరవై ఒక్క లక్షల తొంబై ఏడు వేల తొమ్మిది వందల ఎనిమిది రూపాయల ఒక్క పైసా మాత్రమే)ను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/చార్జ్ చేసిన, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించబడిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "ఏది ఉంటే అది" మరియు "అక్కడ ఏమున్నదో అది" ప్రాతిపదికపై 19 డిసెంబర్ 2024న విక్రయించబడుతుందని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది. అవసరమైన వివరాల కొరకు జతచేసిన వేలం షెడ్యూల్‌ను చూడగలరు:

తెలిసిన తాకట్టు రుణభారాలు (ఏవైనా వుంటే)	లేవు
రిజర్వు ధర (రూ.లో)	రూ.62,56,000/- (అరవై రెండు లక్షల యాభై ఆరు వేల రూపాయలు మాత్రమే)
బయానా (రూ.లో)	రూ. 6,25,600/- (ఆరు లక్షల ఇరవై ఐదు వేల ఆరు వందల రూపాయలు మాత్రమే), యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ పేరున తెలంగాణ వద్ద చెల్లించబడేలా DD/PO ద్వారా. యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ పేరున సికింద్రాబాద్ వద్ద చెల్లించబడేలా DD/PO ద్వారా
బిడ్ పెంపుదల మొత్తం	రూ. 20,000/- (ఇరవై వేల రూపాయలు మాత్రమే)
బయానాతో బిడ్లు/టెండరు దాఖలుకు ఆఖరి తేది, సమయం మరియు ప్రదేశం	శ్రీ పిఎల్‌వి ఆచారి గారికి అడ్రస్ చేసి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, యాక్సిస్ బ్యాంక్ - RAC, # 5-2-183/184, 3వ అంతస్తు, మోది స్క్వేర్, రాణిగంజ్, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్-500003 వద్ద 18 డిసెంబర్ 2024న మ. 3.00 గం.వరకు.
బహిరంగ ఇ-వేలం తేది, సమయం మరియు ప్రదేశం	వెబ్ పోర్టల్ https://www.bankeauctions.com వద్ద ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపులతో 19 డిసెంబర్ 2024న ఉ. 11.00 గం. నుండి మ. 12.00 గం. మధ్య. ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్ మొ.వి కలిగిన ఇ-వేలం టెండరు డాక్యుమెంట్లు పైన తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్‌లో లభిస్తాయి.

షెడ్యూల్ - ఆస్తి వివరణ

SRO, మల్కాజ్‌గిరి సమక్షంలో నమోదైన డాక్యుమెంటు నం. 1751/2020 గల సేల్‌డీడ్ ప్రకారం కుమారి గుమ్మడి అనురాధ పేరున ఉన్న ఆస్తి యొక్క సరిసమాన తనఖా.

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా (గతంలో రంగారెడ్డి జిల్లా), గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మల్కాజ్‌గిరి సర్కిల్ మరియు మండలం పరిధిలోని మౌలాలి, ఆండాల్ నగర్ వద్దగల సర్వే నం.లు 373/1 & 373/3 లోని ప్లాట్ నం.లు 53,52 & 51లో నం.లు 42-34/53, 42-34/52 & 42-785/2/51 గల నివాసిత ఇంటిలో నిర్మించిన, 833.37 చ.గజాల మొత్తంలో 60.00 చ.గజాల విస్తీర్ణపు అవిభాజ్య వాటా భూమితో కలిపి, పార్కింగ్ ఏరియాలో కేటాయించబడిన 200 చ.అడుగుల రెండు కార్ పార్కింగ్ ఏరియాలు మరియు కామన్ ఏరియాతో పాటు 1700 చ.అడుగుల బిల్టప్ ఏరియాతో "అంబిక అర్కేడ్"లోని మూడవ అంతస్తులో నం.301 గల రెసిడెన్షియల్ సెమీ-ఫినిష్డ్ ఫ్లాట్ యావత్తు మరియు **సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ, **దక్షిణం:** కారిడార్ & ఫ్లాట్ నం. 302, **తూర్పు:** ఖాళీ, **పశ్చిమం:** ఖాళీ.

2- వట్టెం వెంకట సీతా రామాంజనేయులు

లోన్ నెం. PCR000807172720, PCR000807183039 & PCR000807183076లో 1. వట్టెం వెంకట సీతా రామాంజనేయులు, మరియు 2. వట్టెం వెంకట నాగ లక్ష్మి నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఉన్న బకాయి భవిష్యత్ వడ్డీ మరియు వ్యయాలతో 10.07.2024 నాటికి బకాయిలు రూ. 61,97,908.01/- (అరవై ఒక్క లక్షల తొంబై ఏడు వేల తొమ్మిది వందల ఎనిమిది రూపాయల ఒక్క పైసా మాత్రమే)ను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/చార్జ్ చేసిన, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించబడిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "ఏది ఉంటే అది" మరియు "అక్కడ ఏమున్నదో అది" ప్రాతిపదికపై 19 డిసెంబర్ 2024న విక్రయించబడుతుందని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది. అవసరమైన వివరాల కొరకు జతచేసిన వేలం షెడ్యూల్‌ను చూడగలరు:

తెలిసిన తాకట్టు రుణభారాలు (ఏవైనా వుంటే)	లేవు
రిజర్వు ధర (రూ.లో)	రూ. 6,73,17,100/- (ఆరు కోట్ల డెబ్బై మూడు లక్షల పదిహేడు వేల ఒక వంద రూపాయలు మాత్రమే)
బయానా (రూ.లో)	రూ. 67,31,710/- (అరవై ఏడు లక్షల ముప్పై ఒక్క వేల ఏడు వందల పది రూపాయలు మాత్రమే) యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ పేరున తెలంగాణ వద్ద చెల్లించబడేలా DD/PO ద్వారా. యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ పేరున సికింద్రాబాద్ వద్ద చెల్లించబడేలా DD/PO ద్వారా
బిడ్ పెంపుదల మొత్తం	రూ. 20,000/- (ఇరవై వేల రూపాయలు మాత్రమే)
బయానాతో బిడ్లు/టెండరు దాఖలుకు ఆఖరి తేది, సమయం మరియు ప్రదేశం	శ్రీ పిఎల్‌వి ఆచారి గారికి అడ్రస్ చేసి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, యాక్సిస్ బ్యాంక్ - RAC, # 5-2-183/184, 3వ అంతస్తు, మోది స్క్వేర్, రాణిగంజ్, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్-500003 వద్ద 18 డిసెంబర్ 2024న మ. 3.00 గం.వరకు.
బహిరంగ ఇ-వేలం తేది, సమయం మరియు ప్రదేశం	వెబ్ పోర్టల్ https://www.bankeauctions.com వద్ద ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపులతో 19 డిసెంబర్ 2024న ఉ. 11.00 గం. నుండి మ. 12.00 గం. మధ్య. ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్ మొ.వి కలిగిన ఇ-వేలం టెండరు డాక్యుమెంట్లు పైన తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్‌లో లభిస్తాయి.

షెడ్యూల్-ఆస్తి వివరణ

SRO, బంజారాహిల్స్ గిఫ్ట్ డీడ్ డాక్యుమెంటు నం. 471/2017 ప్రకారం **శ్రీమతి వట్టెం వెంకట నాగ లక్ష్మి పేరున గల ఆస్తి యొక్క సరిసమాన తనఖా. ఆస్తి షెడ్యూల్:** SRO, బంజారాహిల్స్ హైదరాబాద్ సమక్షంలో రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నం. 471/2017 ప్రకారం **శ్రీమతి వట్టెం వెంకట నాగ లక్ష్మి భర్త శ్రీ వట్టెం వెంకట సీతారామాంజనేయులు** పేరున ఉన్న, ఈ డీడ్‌లో భాగంగా ఉన్న, హైలైట్ చేయబడిన జతచేయబడిన దాని ప్రకారం సరిహద్దులు గల, హైదరాబాద్, ఖైరతాబాద్, రోడ్ నెం.1 బంజారాహిల్స్ సర్వే నెం.116/2, ప్లాట్ నెం.01 మరియు 08, ఇం.నెం.8-2-470/1 మరియు 8-2-470/8 వద్ద గల, 207.52 చ.గజాలు విస్తీర్ణం భూమి అవిభాజ్య వాటా కలిగిన, 5272 చ.అ. (యజమాని వాటా) కలిగిన పైన తెలిపిన దాత (భూమి యజమాని) వాటాలో దిగువ తెలిపిన విస్తీర్ణంలో, ఎమ్‌పిఎమ్ టైమ్స్ స్క్వేర్ పేరున మరియు శైలిలో నిర్మించబడిన కమర్షియల్ స్పేస్ యావత్తు, సరిహద్దులు దిగువ విధంగా ఉన్నవి:

షాప్ నెం.208-షెడ్యూల్ ఆస్తి: తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, బంజారాహిల్స్, రోడ్ నెం.1 వద్ద గల, ఎమ్‌సిహెచ్ నెం.8-2-470/1 మరియు 8-2-470/8 కలిగిన ఆవరణలో, 25.00 చ.గజాలు విస్తీర్ణపు భూమి అవిభాజ్య వాటా కలిగిన అప్పర్ గ్రౌండ్ ఫ్లోర్‌లో 424 చ.అ.విస్తీర్ణం, షాప్ నెం.208 యావత్తు, ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి షాప్, దక్షిణం: కారిడార్, తూర్పు: 10' వెడల్పు సర్క్యులేషన్, పడమర: ఖాళీ

షాప్ నెం.224-షెడ్యూల్ ఆస్తి: తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, బంజారాహిల్స్, రోడ్ నెం.1 వద్ద గల, ఎమ్‌సిహెచ్ నెం.8-2-470/1 మరియు 8-2-470/8 కలిగిన ఆవరణలో, 37.52 చ.గజాలు విస్తీర్ణపు భూమి అవిభాజ్య వాటా కలిగిన అప్పర్ గ్రౌండ్ ఫ్లోర్‌లో 850 చ.అ.విస్తీర్ణం, షాప్ నెం.224 యావత్తు, ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: కారిడార్, దక్షిణం: పొరుగువారి షాప్, తూర్పు: ఖాళీ, పడమర: 10' వెడల్పు సర్క్యులేషన్

షాప్ నెం.308-షెడ్యూల్ ఆస్తి: తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, బంజారాహిల్స్, రోడ్ నెం.1 వద్ద గల, ఎమ్‌సిహెచ్ నెం.8-2-470/1 మరియు 8-2-470/8 కలిగిన ఆవరణలో, 30.00 చ.గజాలు విస్తీర్ణపు భూమి అవిభాజ్య వాటా కలిగిన మొదటి అంతస్తులో 621 చ.అ.విస్తీర్ణం, షాప్ నెం.308 యావత్తు, ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి షాప్, దక్షిణం: కారిడార్, తూర్పు: 10' వెడల్పు సర్క్యులేషన్, పడమర: ఖాళీ

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా https://www.axisbank.com/auction-retail మరియు బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s. C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.comలో ఏర్పాటు చేసిన లింక్‌ను చూడండి.

వేలం బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s. C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్‌లో నిర్వహించబడును.

ఏదేని ఇతర సహాయం కొరకు కాగోరు బిడ్డర్లు శ్రీ కోట రాజ్‌కుమార్, 7396604144, మొబైల్ నెం.91-9346793469, బ్యాంక్ అధీకృత అధికారిని కార్యాలయ వేళల్లో ఉ. 9.30 గం. నుండి సా. 4.00 గం.వరకు. సంప్రదించవచ్చును.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) క్రింద రుణగ్రహీతలకు 15 రోజుల నోటీస్‌గా కూడా దీనిని పరిగణించవలెను.

తేది: 29-11-2024, ప్రదేశం: సికింద్రాబాద్. సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్.